PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA

DK MEDIA

OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 33 సోమవారం, ఆగస్టు 31 2026, పేజీలు - 4 వెల : 5 రూ/-

### దేశవ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన

# నీట్ పీజీ పరీక్ష




**రంగారెడ్డి జిల్లా :**నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 2,73,183 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 1,300 కేంద్రాల్లో ఎగ్జామ్? నిర్వహించారు. ఇక తెలంగాణలో 17,627 మంది దరఖాస్తు చేసుకోగా, రాష్ట్రవ్యాప్తంగానూ 56 కేంద్రాల్లో నీట్ ప్రశాంతంగా ముగిసింది.రంగారెడ్డి జిల్లా శేరిగూడలో ఓ విద్యార్థి మద్యం తాగి పరీక్ష రాసేందుకు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న అతడిని సిబ్బంది గుర్తించి వెనక్కి పంపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో పరీక్ష జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.మంథని జేఎన్టీయూలో నీట్ పీజీ పరీక్ష : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో నీట్ పీజీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మంథని జేఎన్టీయూ కళాశాలలో 100 మంది విద్యార్థులకు గాను 98 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అభ్యర్థులను ఉదయం 7:30 నుంచి 8:45 వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. విద్యార్థుల ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డు, ఎంబీబీఎస్ క్వాలిఫికేషన్ సర్టిఫికెట్, అడ్మిట్ కార్డును క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. "నేను పరీక్ష రాయడానికి ఇక్కడికి వచ్చాను. పరీక్ష మొదలవ్వకముందే సిస్టమ్ పదేపదే ఆగిపోతూ వచ్చింది. రెండు నిమిషాలు పనిచేసి, ఆ తర్వాత ఆగిపోయింది. ఇలా కనీసం 20 సార్లు జరిగింది. కొద్ది సేపటికి పనిచేస్తుందేమోనని అనుకున్నాం. కానీ అది పనిచేయలేదు" అని విష్ణు శర్మ అనే అభ్యర్థి ఆందోళన వ్యక్తం చేశారు.తమ వద్ద భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నప్పుడు, దేశంలోనే అతిపెద్ద పరీక్షల్లో ఒకటైన దీనికి సరైన సదుపాయాలను కల్పించలేరా? అని అభ్యర్థులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

### భారత్- ఉజ్బెకిస్థాన్

# ట్రేడ్ డీల్

**న్యూ ఢిల్లీ :**మధ్య ఆసియాలో కీలక దేశమైన ఉజ్బెకిస్థాన్‌తో భారత్ తన వ్యూహాత్మక బంధాన్ని మరో స్థాయికి తీసుకెళ్లింది. ప్రధాని నరేంద్ర మోదీ 2 రోజుల ఉజ్బెకిస్థాన్ పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్‌తో ఆదివారం తాష్కెంట్‌లో ఉన్నత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య సంబంధాల్ని 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం'గా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఇరువురు నేతలు సంయుక్తంగా ప్రకటించారు. ప్రస్తుతం భారత్- ఉజ్బెకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 1 బిలియన్ డాలర్లుగా ఉండగా, దీనిని 2030 నాటికి ఏకంగా 5 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. మైనింగ్, పర్యటకం, సంస్కృతి, విద్య, ఆయుర్వేదం తదితర కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఇరు దేశాలు 11 అవగాహనా ఒప్పందాలపై (వీశీఖం) సంతకాలు చేశాయి. రక్షణ రంగంలో కూడా నిర్ణయించారు.ముఖ్యంగా ఇక్కడ ఉజ్బెకిస్థాన్ నుంచి భారత్‌కు దీర్ఘకాలికంగా (లాంగ్ టర్మ్ సప్లై) యురేనియం సరఫరా చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇరు దేశాలు అంగీకరించాయి.

### దేశ యువతుల కలలు భూమిని దాటి అంతరిక్షంలోకి

# దూసుకుపోతున్నాయ్



దేశ యువతుల కలలు భూమిని దాటి అంతరిక్షంలోకి దూసుకుపోతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మిషన్ శక్తిశాట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఆశావహ బాలికలను భారత్ ఏకం చేస్తుండటం గర్వంగా ఉందన్నారు. ఈ చారిత్రక కార్యక్రమం 108 దేశాలకు చెందిన 12,000 మంది విద్యార్థినులకు ఉపగ్రహ సాంకేతికతలో నైపుణ్యం సాధించడానికి, అంతరిక్ష ఆవిష్కరణలలో కొత్త సరిహద్దులను ఆవిష్కరించడానికి అవకాశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఆదివారం ప్రసారమైన 137వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "దేశ ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్ర పెరుగుతోంది. పీఎం స్వనిధి స్కీమ్ లక్షలాది మంది మహిళలకు ఊతమిస్తోంది. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు లక్షలాది మహిళలు నగరాలు, పట్టణాల వీధుల్లో తమ పనులతో బిజీగా ఉంటారు. కొందరు కూరగాయలు, కొందరు పండ్లు అమ్ముతారు. కొందరు టీ స్టాల్స్ నిర్వహిస్తారు. మరికొందరు పువ్వులు, దీపాలు, పూజా సామగ్రి అమ్ముతారు. చాలాసార్లు కొద్దిపాటి పెట్టుబడి కొరత వారి వ్యాపారాన్ని ముందుకు సాగకుండా అడ్డుకుంటుంది. కానీ ఇప్పుడు లక్షలాది మంది తల్లులు, సోదరీమణులు పీఎం స్వనిధి పథకం ద్వారా కొత్త బలాన్ని పొందుతున్నారు. చిన్న, వీధి వ్యాపారులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తీసుకొచ్చిన 'పీఎం స్వనిధి' పథకం లబ్ధిదారులలో దాదాపు 46 శాతం మంది మహిళలే ఉన్నారు. అంటే దేశవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు ఈ పథకం ద్వారా తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నారు.

## 'నగరం నడిబొడ్డున కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం'

### - సీఎం రేవంత్‌కు హరీశ్ లేఖ



**హైదరాబాద్, ఆగస్టు 30:** నగరం నడిబొడ్డున మరో భారీ భూ కుంభకోణానికి కాంగ్రెస్ సర్కార్ తెరలేపిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్, అజామాబాద్‌లో తెలంగాణ ఆయిల్‌ఫెడ్‌కు చెందిన రూ.500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రేవంత్ సర్కార్ రూ.87 కోట్లకే ప్రైవేటు పరం చేయడానికి కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. నగరం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆయన లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే తాము పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. దశాబ్దాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆస్తులను కమీషన్ల కోసం పాలకులు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు.

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి

# మంత్రి పదవి

### అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్

- రాజకీయ సమీకరణాల వల్లే పదవి ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని వెల్లడి
- సెప్టెంబర్ నాటికి పార్టీలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ధీమా
- అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీపై వచ్చే నెలలో స్పష్టత



**హైదరాబాద్,**తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత పరిణామాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చింది నిజమేనని ఆయన అంగీకరించారు. అదే సమయంలో, పార్టీలో నెలకొన్న చిన్న చిన్న అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలన్నీ సెప్టెంబర్ నాటికి కొలిక్కి వస్తాయని స్పష్టం చేశారు.పార్టీలోని నాయకుల అసంతృప్తిపై మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. అయితే, అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని, అయితే కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా ఆలస్యం జరిగిందని వివరించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓపిక చాలా అవసరమని ఆయన సూచించారు.మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి నేతల విషయంలో నెలకొన్న వివాదాలపై అడిగినప్పుడు, ఆ అంశాలను పార్టీ అధిష్ఠానం చూసుకుంటోందని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని, సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో పార్టీలోని సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారమవుతాయని, నాయకుల అసంతృప్తి తొలగిపోతుందని, నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్ చేసిన ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణపై చర్చ ఊపందుకుంది. సెప్టెంబర్‌లో జరగబోయే కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమనే ఊహాగానాలు బలపడ్డాయి.

### రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు

# అభివృద్ధి చేస్తున్నాం

**హైదరాబాద్,** రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధు నికీకరణ పనులను చేపట్టారు. ఈ అభివృద్ధి పనులను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. ప నుల పురోగతిపై అధికారులను అడిగి తెలు సుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌక ర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీ త సమయంలో పూర్తి చేయాలని సూచనలు చేశారు.రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకం : ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ వికారా బాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో పాటు తెలం గాణ రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాల ంలో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం క్యాంటీన్, ఎస్కలేటర్, 2 లిఫ్టులు, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ సంవత్సరం చివరి నాటికి వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పను లు పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు.



వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తైన తరువాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని స్పష్టం చేశారు.ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం : చేవెళ్లలో హైదరాబాద్ బీజాపూర్ మంత్రి కిషన్ రెడ్డి, రోడ్డు పనుల్లో ఆలస్యం ఎందుకు జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు వంకర టింకర్లు ఉండడంతో భూసేకరణ సమయంలో పరిశీలించలేదా అని అధికారులను ప్రశ్నించారు.

### మూడు దశాబ్దాల

# నిరీక్షణకు తెర



**మార్కాపురం జిల్లా :**గడ్డపై సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మూడు జిల్లాల్లోని లక్షలాది మంది ప్రజల భవిష్యత్తుకు తొలి అడుగు పడనుందని, రేపు కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందని ఆయన తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. కరవు పీడిత ప్రాంత ప్రజలు మూడు దశాబ్దాలుగా కంటున్న వెలిగొండ కల, కృష్ణమ్మ జలాలతో కళ్లముందు నిజం కాబోతోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.పశ్చిమ ప్రకాశం ప్రజల కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో 1996లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేసి, ప్రారంభించే అవకా శం రావడం తనను భావోద్వేగానికి గురిచేస్తోందని, మనసుకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెలిగొండ కేవలం ఒక ప్రాజెక్టు కాదని, కరవుతో పోరాడిన రైతుకు భరోసా అని, ఫ్లోరైడ్ బాధిత కుటుంబాలకు ఆరోగ్య భద్రత అని, వలస వెళ్లిన యువతకు సొంతగడ్డపై భవిష్యత్తును ఇచ్చే ప్రగతి మార్గమని ఆయన అభివర్ణించారు.ఈ ప్రాజెక్టు మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టి పెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు.

### తెలంగాణలో గోదావరి పుష్కరాలకు

# భారీ ఏర్పాట్లు

**హైదరాబాద్, ఆగస్టు 30:** తెలంగాణలో గోదావరి పుష్కరాలను ఈసారి ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గోదావరి పుష్కరాలు అంటే ఇప్పటివరకు రాజమండ్రి మాత్రమే గుర్తొచ్చేదని, ఇకపై తెలంగాణలోనూ పుష్కరాలను గ్రాండ్‌గా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని వెల్లడించారు. ఈ ఏర్పాట్లలో భాగంగా పుష్కరాల స్పెషల్ ఆఫీసర్ కార్యాలయాన్ని ప్రజాభవన్‌లో ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు.గోదావరి నది వెంట బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న ఆలయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని కొండా సురేఖ తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో



పాటు ఆయా ప్రాంతాల్లోని దేవాలయాలను అభివృద్ధి చేసేలా పనులు చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పుష్కరాల పనులు ప్రారంభమయ్యాయని, మరికొన్ని పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు. ముఖ్యమంత్రి డైరెక్షన్‌లో అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. తెలంగాణలో గోదావరి పుష్కరాలను భక్తులకు గుర్తుండిపోయేలా భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక

# సొంత ఖర్చులతో వారాంతపు సంత రహదారి శుభ్రత

- గ్రామ మొదటి వార్డు మెంబర్ నేలకుర్తి శృతి శ్రీకాంత్ రెడ్డి
- డోజర్‌తో పిచ్చి మొక్కలు, వ్యర్థాల తొలగింపు - ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం





**విశాలజ్యోతి (దంతాలపల్లి)**
దంతాలపల్లి మండల పరిధిలోని బీరిశెట్టి గూడెం గ్రామంలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారాంతపు సంతకు వచ్చే ప్రజలు, చిరు వ్యాపారులు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ మొదటి వార్డు మెంబర్ నేలకుర్తి శృతి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. సంత నిర్వహించే ప్రధాన రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరగడంతో పాటు వ్యర్థాలు పేరుకుపోయి రాకపోకలకు, వాహనాల నిలిపివేతకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను గుర్తించిన శృతి శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో డోజర్ యంత్రాన్ని ఏర్పాటు చేసి రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం, పేరుకుపోయిన వ్యర్థాలను పూర్తిగా తొలగించి శుభ్రం చేయించారు. ఈ శుభ్రత పనులతో సంత నిర్వహించే రోజున వాహనాల రాకపోకలకు, ప్రజలు సౌకర్యవంతంగా నడిచేందుకు తగినంత స్థలం అందుబాటులోకి వచ్చింది. గతంలో రహదారి ఇరుకుగా ఉండటం వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలు ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఏర్పడింది. ప్రజా సమస్యను గుర్తించి అధికారుల కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చులతో తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు, చిరు వ్యాపారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తూ శృతి శ్రీకాంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజల అవసరమే తన బాధ్యతగా భావించి ముందడుగు వేసిన వార్డు మెంబర్ శృతి శ్రీకాంత్ రెడ్డి సేవలను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

# కనకదుర్గ కాలనీ పార్కును మోడల్ పార్కుగా తీర్చిదిద్దుతాం

- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**హనుమకొండ, విశాలజ్యోతి:**
కనకదుర్గ కాలనీలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పార్కు, కమ్యూనిటీ సెంటర్‌ను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం సందర్శించారు. పార్కులోని వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, లైటింగ్, పచ్చదనం, మొక్కల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పార్కుకు వచ్చిన వాకర్స్, స్థానికులతో మాట్లాడి అక్కడి సమస్యలు, వారి అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గార్లు మాట్లాడుతూ, కనకదుర్గ కాలనీ పార్కును ఆధునిక సౌకర్యాలతో మోడల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో వాకింగ్ ట్రాక్‌పై నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. చిన్నారులకు ప్రత్యేక ఆకర్షణగా..పిల్లలు ఆడుకునేందుకు పార్కులో ప్రత్యేక ఆటస్థలాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ, ఎమ్మెల్యే సూచించారు. చిన్నారుల వయసుకు అనుగుణంగా వివిధ ఆట పరికరాలను ఏర్పాటు చేసి, సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. కుటుంబాలతో కలిసి పార్కుకు వచ్చేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని రూపొందించాలని పేర్కొన్నారు. అలాగే వరంగల్ చారిత్రక నేపథ్యాన్ని ప్రతిబింబించేలా పార్కు గోడలపై కాకతీయ కళా వైభవం, చారిత్రక కట్టడాలు, సంస్కృతి ఉట్టిపడేలా ఆకర్షణీయమైన చిత్రాలు వేయించాలని సూచించారు. పార్కు అందాన్ని పెంచడంతో పాటు నగర చరిత్రను ప్రజలకు పరిచయం చేసేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వృద్ధులు, మహిళలు, యువతకు ఉపయోగపడేలా మెడిటేషన్ కోసం ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ పరికరాలను మెరుగుపరచాలని తెలిపారు. సాయంత్రం వేళల్లో పార్కుకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా లైటింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, పార్కు భద్రత కోసం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుపైనా దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. పార్కు అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని, అవసరమైతే తమవంతు సహకారం అందిస్తామని ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కనకదుర్గ కాలనీ ప్రజలకు మరింత మెరుగైన పచ్చదనం, ఆరోగ్యం, వినోద సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా పార్కును సమగ్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత, గ్రేటర్ వరంగల్.
మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, స్థానిక వాకర్ అసోసియేషన్ సభ్యులు, రిటైర్ ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు హాజరు కావాలి

- కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని సూచించారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలంసబ్ కలెక్టర్ కార్యాల యంలో కొత్తగూడెం ఆర్డీవోకార్యాలయంలో జిల్లాలోని అన్నీ మండల పరిషత్ కార్యాలయా లలో ప్రజావాణి నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వినతి



**హైదరాబాద్ జిల్లా, విశాలజ్యోతి:**
జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా సమావేశంలో మాట్లాడుతూ కనీస వేతనాలు గత సంవత్సరం కిందట ఇచ్చిన జీవోలు అనగా 1195, 1190, 1187 లో పెంచినా వేతనాలు వెంటనే ఇవ్వాలని, వేతన సవరణ చేయాలని, మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 180 రోజులు మంజూరు చేయాలని, హెల్త్ కార్డ్స్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పి.ఎఫ్ ఈ.ఎస్.ఐ ప్రతినెల ఏజెన్సీ వాళ్ళు కట్టాలని అన్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం పెరిగిన వేతనాలు ఉద్యోగులందరికీ ఇప్పించాలని మనవి చేశారు. ఏఐటియుసి హిమాయత్ నగర్ జరిగిన సమావేశంలో హాజరైన ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రసంగిస్తూ కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రెండవ ఏ.ఎన్.ఎం. జక్కు పద్మ, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సరికొండ సురేష్ గౌడ్, మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం విజయవంతం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):**
కొత్త పెన్షన్ విధానం సిపిఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం)ను రద్దు చేసి ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానం(ఓపిఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీని "పెన్షన్ విద్రోహ దినం"గా పాటించి నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని టీజీఈ జెఎసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ సంఘం వెంకట పుల్లయ్య ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లకు పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని జిల్లా కార్యాలయంలో టీజీఈ జెఎసి భాగస్వామ్య సంఘాల ప్రతినిధులతో జిల్లా జేఏసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సంఘం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుండి నియమితులైన ఉద్యోగులకు అమలు చేస్తున్న సిపిఎస్ విధానంలో భవిష్యత్తుకు తగిన సామాజిక భద్రత లేదని అన్నారు. ఉద్యోగుల భవిష్యత్తు కుటుంబాల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై మధ్యాహ్న భోజన విరామ సమయంలో తమ తమ కార్యాలయాలు పని ప్రదేశాల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని ఆయన కోరారు. పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఉపా ధ్యాయులు సిబ్బంది అంగన్వాడీ టీచర్లు ఆయాలు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొని నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. మండల హెడ్‌క్వార్టర్స్‌లో పని చేస్తున్న ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో భాగస్వామ్య సంఘాల నాయకులు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు, జేఏసీ నాయకులు విజయలక్ష్మి, ఎస్. వెంకటేశ్వర్లు, వెస్లీ, డి.వెంకటేశ్వర్లు, శ్రీనివాస రావు, బి.ర వి, సరియా, శ్రీరాములు, మోహన్, నాగు నాయక్, బండి వెంకటేశ్వర్లు, రమేష్, నాగే శ్వరరావు, మూర్తి, రాజు, ఉష తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకుల సందడి

**పర్యాటకుల సందడిచింతపల్లి:** ఆంధ్రకశ్మీర్ లంబసింగిలో పర్యాటకులు సందడి చేశారు. ఆదివారం ప్రకృతి అందాలను వీక్షించేందుకు అత్యధిక సంఖ్యలో పర్యాటకులు తరలి వచ్చారు. ఉదయం ఓ వైపు చిరుజల్లులు కురుస్తున్నప్పటికి ఉదయం ఆరు గంటల నుంచి పది గంటల వరకు చెరువులవేనంలో ప్రకృతి సౌందర్యాన్ని వీక్షిస్తూ సందర్శకులు ఎంజాయ్ చేశారు. ప్రకృతి అందాలను కెమెరాలో బందించేందుకు పోటీ పడ్డారు.

# నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్



**రెబ్బెన :** నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు రెబ్బెన సీఐ సంజయ్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ కాలనీలో ఆదివారం కమ్యూనిటి కాంటాక్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచత వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు వివరాలు తెలుపరాదన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని చెప్పారు. వాహనాలు నడిపే సమయంలో ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గంజాయి, గుడంబా, రేషన్ బియ్యం, వంటి అక్రమ రవాణా దృష్టికి వస్తే వెంటనే 112కు డయల్ చేయాలని లేని పక్షంలో స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై వెంకట కృష్ణ పాల్గొన్నారు.


# సెప్టెంబర్ 17 నుంచి తీన్మార్ మల్లన్న పాదయాత్ర

- ప్రతి గడపకు చేరుకుంటా
- ఇంటింటికి రెడ్లు,వెలమలు చేసిన దోపిడీ లెక్కలు వివరిస్తా
- కాంగ్రెస్,బిఆర్ఎస్,బీజేపీ పార్టీలను ఖాళీ చేస్తా
- ఆ పార్టీలు ఇక తెలంగాణలో కనిపించవు
- 2029లో తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి
- పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్, విశాలజ్యోతి:**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ యాదవ్ సమావేశ ఎజెండాను మొదటగా ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు, ఆశయాల సాధన కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీకి సెప్టెంబర్ 17 నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా పార్టీ ప్లీనరీ నిర్వహించాలని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. పార్టీ ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే ప్రజలకు చేరువై, అనేక ప్రజా సమస్యలపై పోరాటాలకు కేంద్ర బిందువుగా మారిందని పేర్కొన్నారు. సమావేశంలో ముఖ్యంగా సెప్టెంబర్ 17వ తేదీ నుంచి తీన్మార్ మల్లన్న చేపట్టనున్న పాదయాత్రపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పాదయాత్ర ద్వారా గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేస్తూ, బీసీలకు జరిగిన అన్యాయాలను, రాజకీయంగా జరిగిన మోసాలను ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. పాదయాత్రకు సంబంధించిన పూర్తి కార్యాచరణ, మార్గరేఖ, ప్రారంభ స్థలం తదితర అంశాలపై సెప్టెంబర్ 7న రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించి జిల్లా ముఖ్య నాయకులతో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఇందు కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే పార్టీ జిల్లా కమిటీల ఏర్పాటు దాదాపు 90 శాతం పూర్తయ్యిందని, మండల మరియు గ్రామస్థాయి కమిటీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నాయకత్వం ఆదేశించింది. అలాగే పార్టీ అనుబంధ సంఘాలను మరింత బలోపేతం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించింది. తెలంగాణలో బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రాజ్యాధికారం సాధించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన లక్ష్యమని మల్లన్న పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీలకు చేసిన అన్యాయాలు, ఇచ్చిన హామీల అమలులో విఫలమైన తీరును ప్రజలకు వివరించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు లింగాల గంగాధర్, మదన్ మోహన్ చారి, ఆర్ భావన వెంకటేష్, పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, జ్యోతి పండల్, కోశాధికారి కొక్కలకొండ మనోజ్, ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదెలు యాదవ్, ఆకుల హనుమాన్లు, కోమల మంజుల గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నరసయ్య గౌడ్, మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క, మైనారిటీ అధ్యక్షుడు సల్మాన్, సోషల్ మీడియా కన్వీనర్ మనోజ్ ఆకుల, రాష్ట్ర కార్యదర్శులు రమేష్ యాదవ్, నగేష్ ముదిరాజ్,అఖిల్ పాషా, కడారి శ్రీనివాస్, గట్ల రాజన్న, సహాయ కార్యదర్శులు ఐలయ్య యాదవ్, బిక్షపతి గౌడ్ రాష్ట్ర నాయకులు పిట్టల శంకర్,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన చిన్నారెడ్డి



**వనపర్తి జిల్లా, విశాలజ్యోతి:**
వనపర్తి పట్టణం కేంద్రంలో శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో ఆంజనేయులు ఉమన్నెమ్మ గార్ల కొడుకు వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు హాజరై నూతన వధూవరులకు శ్రీనాథ్, లక్ష్మి హీరణ్మయి లకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఇందు గార్డెన్ లో శబరి, రాకేష్ ల వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు హాజరై నూతన వధూవరులకు శబరి ఉరాకేష్ లకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. పద్మావతి శ్రీనివాస గార్డెన్ లో అనిత రాజ వర్ధన్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు హాజరై నూతన వధూవరులు రమ్య రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వేడుకలలో వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు చరణ్ రాజ్, సీనియర్ నాయకులు ఎంట్ల రవి, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటుకు చొరవ చూపండి



- ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు వినతి.
- పాల్గొన్న సర్పంచ్ బంగారు రమేష్, గ్రామస్తులు.

**తొర్రూరు, విశాలజ్యోతి:**
తొర్రూరు మండలం నాచారి మడూరులో సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ బంగార్ రమేష్ ఆధ్వర్యంలో నాంచార్ మడూర్ గ్రామస్తులు ఈరోజు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను కలిపి వినతిపత్రం అందించారు. సబ్ పోస్ట్ ఆఫీస్ తో పాటు నాంచారి మడవును మండలం గా ఏర్పాటు చేస్తూ గ్రామంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య చొరవ చూపాలని వారు కోరారు. గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కమ్యూనిటీ హాల్ భవన ఏర్పాటలో ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు మంద నరేందర్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, పనికిర వెంకన్న, లింగబత్తుల సోము, మంద యాకమల్లు, గిద్దె జీవన్ ప్రసాద్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించిన తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్, విశాలజ్యోతి:** హైదరాబాద్ నగరంలోని సైదాబాద్ వడ్డెర బస్తీలో బోనాల పండుగ సందర్భంగా టీఆర్పీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ ఆర్. భవన వెంకటేష్ ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు. ఈ సందర్భంగా ఈదమ్మ, ముత్యాలమ్మ దేవాలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకున్నారు. అనంతరం మల్లన్న గారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీ కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు సుతారపు రంగన్న, పార్టీ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కీర్తి రెడ్డి జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు



- నిర్వహించిన కీర్తి రెడ్డి యువసేన

**హనుమకొండ, విశాలజ్యోతి:** భూపాలపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి గారి జన్మదిన సందర్భంగా హన్మకొండలో కీర్తి రెడ్డి యువసేన అధ్వర్యంలో వరంగల్ లోని భద్రకాళి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం కీర్తి రెడ్డి యువసేన సభ్యులు అలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న అనాధలకు ఆహారం మరియు పండ్ల పంపిణీ చేయ్యడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లడె శివ, గుండెకారి గణేష్, తేనేటీ రామకృష్ణ, బైకాని కిషోర్, ఎర్ర రాకేష్ రెడ్డి, బిల్లా రాజూ కూమార్, దేశేట్టి సునీల్, డోబిలీ దనూష్, నద్దునూరి ఆఖీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని మళ్లీ వణికిస్తున్న మీజిల్స్ టీకాలే రక్షణ



ఈ ఏడాదిలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.1 కోట్ల మంది మీజిల్స్ వైరస్ బారినపడే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేస్తోంది. ఆఫ్రికా, ఆసియా దేశాల్లో కేసులు ఎక్కువగా నమోదయ్యే అవకాశమున్నప్పటికీ, అమెరికా ఖండం, యూరప్‌లోనూ వ్యాధి వ్యాప్తి కొనసాగుతోంది. మీజిల్స్‌కు ప్రత్యేక చికిత్స లేకపోయినా, టీకాలు సురక్షితంగా, సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. టీకాలు తీసుకోని వారికి వినికిడి, చూపు కోల్పోవడం, చివరకు మరణం వంటి తీవ్ర సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. పోషకాహార లోపం, వైద్య సదుపాయాల కొరత ఉన్న ప్రాంతాల్లో ముప్పు మరింత ఎక్కువగా ఉంటుంది.

**95 శాతానికి టీకా వేయాలి..**

మీజిల్స్ అత్యంత వేగంగా వ్యాపించే అంటు వ్యాధుల్లో ఒకటి. ఒక సమాజాన్ని రక్షించాలంటే టీకా కవరేజీ 95 శాతానికి పైగా ఉండాలి. దీనినే సామూహిక రోగనిరోధకత అంటారు. ఒక డోస్‌తో చాలామందికి రక్షణ లభించినా, మెరుగైన రక్షణ కోసం రెండు డోసులు అవసరం. అధిక ఆదాయ దేశాల్లో పరిస్థితి మెరుగ్గా ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో కవరేజీ 95 శాతం కంటే తక్కువగా ఉంది. తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. కరోనా మహమ్మారి సమయంలో టీకా సరఫరా వ్యవస్థలు దెబ్బతినడంతో లక్షలాది మంది పిల్లలు ఒక్క డోస్ కూడా పొందని జీరో-డోస్ చిల్డ్రన్ గా మిగిలిపోయారు. యుద్ధాలు, రాజకీయ అస్థిరత, శరణార్థుల సంఖ్య పెరగడం, టీకాల కొరత మీజిల్స్ వ్యాప్తిని మరింత తీవ్రం చేస్తున్నాయి. బురుండి, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సోమాలియా, సూడాన్, యెమెన్ వంటి దేశాల్లో వ్యాప్తి నమోదైంది. బంగ్లాదేశ్‌లో ఈ ఏడాది భారీగా కేసులు నమోదవడంతో పాటు 900 మందికి పైగా మరణించినట్లు నివేదికలు చెబుతున్నాయి.

**రాజకీయ అస్థిరతలే కారణం..**

రాజకీయ అస్థిరత కారణంగా టీకాల కొనుగోలు, సరఫరాలో అంతరాయాలు ఏర్పడటం పరిస్థితిని మరింత దిగజార్చింది. గావి వంటి అంతర్జాతీయ సంస్థలకు నిధులు తగ్గితే తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాలకు టీకాలు అందించడం మరింత కష్టమయ్యే అవకాశం ఉంది. అమెరికా ఖండంలోనూ పరిస్థితి తీవ్రంగా మారింది. ఒకప్పుడు మీజిల్స్ రహిత ప్రాంతంగా గుర్తింపు పొందిన అమెరికా ఖండం ఇప్పుడు మళ్లీ వ్యాప్తిని ఎదుర్కొంటోంది. కెనడా తన మీజిల్స్ నిర్మూలన హోదాను కోల్పోగా, మెక్సికో, అమెరికా కూడా అదే పరిస్థితికి చేరువయ్యాయి. గ్వాటెమాలాలో ఈ ఏడాదిలో 30 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. తక్కువ టీకా కవరేజీ ఉన్న కొన్ని మతపరమైన, సంప్రదాయవాద వర్గాల్లో వ్యాధి వేగంగా వ్యాపించింది. ఒక ప్రాంతంలో ప్రారంభమైన వైరస్ ఇతర సమాజాలకు, దేశాలకు చేరడంతో పరిస్థితి మరింత క్లిష్టమైంది.

**భారీగా పెరుగుతున్న మీజిల్స్ కేసులు..**

2000లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 3.8 కోట్ల మీజిల్స్ కేసులు నమోదయ్యేవి. 2019 నాటికి అవి దాదాపు కోటికి తగ్గాయి. అయితే కరోనా తర్వాత టీకా కవరేజీ తగ్గడంతో ఈ పురోగతి తిరగబడింది. మీజిల్స్ వ్యాప్తిని అరికట్టాలంటే తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాలకు టీకాలు అందించేందుకు అంతర్జాతీయ నిధులను పెంచడంతో పాటు, టీకా సరఫరాను బలోపేతం చేయాలి. టీకాలు అందుబాటులో ఉన్న దేశాల్లో తల్లిదండ్రుల్లో వాటిపై నమ్మకాన్ని పెంచడం కూడా కీలకం. టీకాల భద్రత, ప్రయోజనాలపై సరైన అవగాహన కల్పించడం ద్వారా మాత్రమే ప్రపంచ వ్యాప్తంగా మీజిల్స్ వ్యాప్తిని నియంత్రించే దిశగా మళ్లీ పురోగతి సాధించగలమని నిపుణులు చెబుతున్నారు.

# బిసి రాజ్యాధికార సంకల్ప సన్నాహక సమావేశం



**తొర్రూర్, విశాలజ్యోతి:** తొర్రూర్ పట్టణంలో వచ్చే నెలలో నిర్వహించే బిసి రాజ్యాధికార సంకల్ప సభను విజయవంతం చేయాలని బిసి ఇంటెలెక్చువల్ ఫోరం ప్రతినిధులు పిలుపునిచ్చారు. తొర్రూర్ విశ్రాంతి భవనంలో బిసి జాక్ అధ్యక్షులు అన్నారపు వెంకన్న గౌడ్ అధ్యక్షతన బిసి ఇంటెలెక్చువల్ ఫోరం, బిసి,ఎస్సి, ఎస్టి, మైనారిటీ జాక్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో "బిసి రాజ్యాధికార సంకల్ప" సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఇంటలెక్చువల్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చందా మలయ్య మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్ళు అవుతున్న బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీలు అభివృద్ధి కి నొచకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కనంతవరకు బిసిల సమగ్రాభివృద్ధి సాధ్యం కాదన్నారు. బిసిలంతా ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసి కులాలు అన్ని రంగాల్లో వెనుకబడి పోవడానికి రాజకీయ అధికారం లేకపోవడమే ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో బిసిల హక్కుల సాధన కోసం రాజ్యాధికారమే లక్ష్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విస్తృతమైన ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే తొర్రూర్ కేంద్రంగా తొలి అడుగుగా ఈ సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఇంటెలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు బండి పుల్లయ్య, పరికపండ్ల అశోక్ వివిధ కుల సంఘాల ప్రతినిధులు,బిసి, ఎస్సి, ఎస్టి సంఘాల నాయకులు, మేధావులు, విద్యావంతులు పాల్గొన్నారు.

# సేవకు చిరునామా మెరుగు నరసయ్య కుటుంబం

- ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్
- పలు కుటుంబాలకు మద్దెల బృందం పరామర్శ



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** సేవకు చిరునామాగా..మెరుగు నరసయ్య కుటుంబం నిలిచిందని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. ఆదివారం మధుర బస్తి ఏరియాలో అనారోగ్యంతో మృతి చెందిన మెరుగు నర్సయ్య పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మద్దెల శివ కుమార్ మాట్లాడుతూ మెరుగు నరసయ్య తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. నరసయ్యతో పాటుగా తాను కూడా పార్టీలో వివిధ రకాల సేవలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషాతో పాటు మద్దెల శివ కుమార్ బృందం పాల్గొంది. ఇదిలా ఉండగా సాక్షి దినపత్రిక రిపోర్టర్ శేఖర్ మాతృమూర్తి వాసాల పోశమ్మ ఇటీవల మృతి చెందింది. ఆదివారం జరిగిన ఆమె దశదినకర్మకు మద్దెల శివకుమార్ బృందం పాల్గొంది. అదేవిధంగా నిమ్మలగూడెంలో జరిగిన దివంగత ఉప్పెర్ల స్వామి దశదినకర్మకు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన బృందంతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తోపాటుసంఘ నాయకులు.

టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, జిల్లా అధ్యక్షులు మచ్చా పృథ్వీరాజ్, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వరుస చోరీలు ప్రజల బెంబేలు

**కాగజ్‌నగర్:** జిల్లాలో వరుస చోరీలు జరుగుతుండడంతో ప్రజలు బెంబేలెత్తు తున్నారు. వరుస దొంగతనాల, చైన్ స్నాచింగ్ పాల్పడిన వారంతా మహారాష్ట్ర ముఠాగానే పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. గతంలో ఇళ్లు, ఆలయాలు, దుకాణాలు, బస్టాండులు, రైల్వేస్టేషన్లను లక్ష్యం చేసుకొని చోరీలకు పాల్పడిన దుండగులు ప్రస్తుతం మహిళల మెడల్లోని బంగారు ఆభరణాపై కన్నేశారు. తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేస్తూ చోరిలకు పాల్పడుతున్నారు. చోరీలకు జరుగుతున్న తీరు పూర్తిగా సీసీ కెమెరాలో చిక్కుతున్నప్పటికీ ఈ కేసుల్లో పురోగతి లేని పరిస్థితి నెలకొంది. పది రోజుల క్రితం కాగజ్‌నగర్ లోని సంతోషి జువెలర్స్‌లో చోరి జరిగింది. ఇందులో కూడా సీసీ కెమెరాకు చోరికి పాల్పడిన వ్యక్తి స్పష్టంగా ఆనవాళ్లు లభించాయి. ఈ సంఘటన జరిగిన రెండు రోల్లోనే ఓల్డు కాలనీల్లో రెండు ఇళ్లలో వెండి ఆభరణాలు అపహరణకు జరిగింది. మళ్లీ వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇటీవల కాగజ్‌నగర్ పట్టణ ప్రధాన కేంద్రమైన ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలోని త్రినేత్ర మార్ట్ లో నలుగురు కలిసి చోరీకి పాల్పడదం స్థానికు లను భయాందోళనకు గురి చేస్తోంది

# ఎమైకల్ జాక్సన్ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు



- చేపట్టిన సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు

**సిద్దిపేట జిల్లా, విశాలజ్యోతి:** ప్రపంచ పాప్ రారాజు మైకల్ జోసెఫ్ జాక్సన్ 68వ, జయంతి వేడుకలు సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హాయికృష్ణ హాస్పటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూమైకేల్ జోసెఫ్ జాక్సన్ అమెరికాకు చెందిన ప్రముఖ సంగీత కళాకారుడు ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడుపోయిన అల్బం "త్రిల్లర్" జాక్సన్ పాడినది. పది సంవత్సరాల వయసులో తన అన్నతమ్ముళ్ళతో కలిసి పాడటం ఆరంభించిన జాక్సన్, నలభై ఏళ్ళకు పైగా సంగీత ప్రపంచంలో ఒక భాగంగా ఉన్నాడు. 1970 ప్రాంతంలో జాక్సన్ పాప్ సంగీతాన్ని స్వాదీనం చేసుకున్నాడు. అమెరికాలోని శ్వేతజాతీయుల మద్దతు పొందిన మొదటి నల్ల జాతి సంగీత కళాకారుడు జాక్సన్. ఈకార్యక్రమంలో సాయి కృష్ణ హాస్పటల్ డాక్టర్ శ్రీనివాస్, ఏస్ రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పూలాజీ బాబా బోధనలు ఆచరణీయం

**జైనూర్ :** పూలాజీ బాబా బోధనలు ఆచరణీయమని ఎంపీ గోడం నగేష్ అన్నారు. జైనూర్ మండలం పట్నాపూర్‌లోని సిద్ధేశ్వర సంస్థాన్ లో ఆదివారం నిర్వహించిన పూలాజీ బాబా జన్మదిన వేడుకలకు జిల్లా కలెక్టర్ కెహరిత, ఐటీడీఏ పీవో మంద మకరందు, ఆసిఫాబాద్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పూలాజీ బాబా సమాధి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ బాబా చూపిన ఆధ్యాత్మిక, ధ్యాన మార్గాల ద్వారా ఎంతో మంది కుటుంబాలు వ్యసనాలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో 1995 సంవత్సరం నుంచే పూలాజీ బాబాతో తనకు పరిచయం, అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. సిద్ధేశ్వర సంస్థాన్ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు బాబా మందిర నిర్మాణానికి ఎంపీ కోటా నుంచి రూ. 10 లక్షల మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆలయ పరిసరాలలో ఇతర మౌలిక వసతులు, అభివృద్ధి పనులను ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు అభివృద్ధి పనులకు సహకరించాలని తెలిపారు. బాబా ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో ఆధ్యాత్మిక విలువలు, సన్మార్గాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తాను వాంకిడి మండలాన్ని సందర్శించిన సమయంలో పూలాజీ బాబా చేసిన సేవల గురించి తెలుసుకున్నానని వివరించారు. వేలాది మంది భక్తులలో ఆధ్యాత్మిక మార్పు తీసుకువచ్చి, సమాజానికి గొపప సేవలు అందించిన పులాజీ బాబా సేవలు ప్రశంసనీయమని తెలిపారు. కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు సిద్ధేశ్వర సంస్థాన్ ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మకరందు మాట్లాడుతూ పూలాజీ బాబా అందించిన ఆధ్యాత్మిక సేవలు ఎంతో గొప్పవని తెలిపారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ పూలాజీ బాబా ఆశీస్సులతోనే తాను ఈ స్థాయికి ఎదిగానని, బాబా అందించిన ఆధ్యాత్మిక సేవలు, చూపిన మార్గం ఆచరణీయమని తెలిపారు.ఆడబీర్షావ్, డీఎస్పీ అశోక్, సీఐ రమేశ్, ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవలో పుట్టినరోజు వేడుకలు



- ఆదర్శంగా మంద శివాని ప్రియ
- పారిశుధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, పేద కుటుంబాలకు దుస్తుల పంపిణీ

**నందిపేట్, విశాలజ్యోతి:** పుట్టినరోజు అంటే వేడుకలకే పరిమితం కాకుండా.. పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే సంకల్పంతో మంద శివాని (ప్రియ) తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమం మానవతా విలువలను చాటుతూ ఆదర్శంగా నిలిచింది. ప్రతి సంవత్సరం తన భార్య జన్మదినాన్ని పురస్కరించుకుని మంద మహిపాల్ ఆధ్వర్యంలో పేదలు, పారిశుధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, ఇతర కార్మిక కుటుంబాలకు దుస్తులు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా కార్మిక సిబ్బందితో కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించి, వారికి దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా మంద శివాని (ప్రియ) మాట్లాడుతూ తన పుట్టినరోజును పురస్కరిం చుకుని ప్రతి సంవత్సరం తన భర్త పేద ప్రజలకు దుస్తులు, అవసరమైన సామగ్రి అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. ఈ కార్యకమా లకు అందరూ సహ కరించడం మరింత సంతోషాన్ని కలిగి స్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంపై కార్మి కులు హర్షం వ్యక్తం చేశారు. మంద శివాని ప్రియకు జన్మదిన శుభాకాంక్షలు తెలి యజే స్తూ, ఆమెనిండు నూరేళ్లు ఆయురా రోగ్యా లతో, సుఖసం తోషా లతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో మంద మహి పాల్, మంద శ్రావణి ప్రియ, ఖాజా వలి, కాం టం చిన్నయ్య, మన్నె సాగర్, తిమ్మల పోశెట్టి, నిఖిల్ పాలకవర్గ కార్మిక సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

## ఇద్దరు మృతి మరో ఇద్దరి పరిస్థితి విషమం




**వికారాబాద్:** వికారాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. పరిగి మండలం గడిసింగపూర్ సమీపంలోని చింతల చెరువు వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో ఖాజా బీ (65), జహంగీర్ బీ (78) మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ ఆస్పత్రికి తరలించారు. సమచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దోమ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన నలుగురు కారులో ప్రయాణిస్తున్నారు. అబ్దుల్ హై అనే వ్యక్తి తన కారులో మరో ముగ్గురికి లిఫ్ట్ ఇచ్చాడు. నలుగురు కలిసి ప్రయాణిస్తుండగా పరిగి మండలం గడిసింగపూర్ సమీపంలోని చింతల చెరువు వద్ద ప్రమాదం జరిగింది. చింతల చెరువు సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని కారు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

సోమవారం, ఆగస్టు 31 2026
PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



### ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మాత్ విషయంలో రాంచందర్ రావు
## నిందలు హాస్యాస్పదం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మాత్ బేగ్ విషయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బీఆర్ఎస్‌పై చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాంచందర్ రావు అజ్ఞానంతో మాట్లాడుతున్నట్టుగా మాకనిపించింది. రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో మాట్లాడాల్సిన మాటలు కావన్నారు. వారు గతంలో కూడా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కొడుకు బండి భగీరథ్ మైనర్ బాలికను అత్యాచారం చేసిన ఘటనపై రాష్ట్రమంతటా పెద్ద ఎత్తు ఆందోళన జరిగింది. ఆ ఆందోళనలో ఎక్కడా కూడా రాంచందర్ రావు ఆ మైనర్ బాలికకు సపోర్ట్ చేసినట్టుగా కనిపించలేదు. అదేవిధంగా బండిసంజయ్‌ను రాజీనామా చేయాలని కూడా రాంచందర్ రావు డిమాండ్ చేయలేదు. ఈ రోజు అదే రాంచందర్ రావు ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మాత్ విషయంలో చాలా విచిత్రంగా బీఆర్ఎస్ పార్టీ మీద నిందలు వేస్తున్నారు. నిజంగా హాస్యాస్పదమన్నారు.ప్రపంచ మ్యాప్‌లు పరిశీలించడంఈ రెండు సంఘటనల మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉంది. ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మాత్ విషయంలో బాధిత మహిళ ఇంకా బయటకు రాలేదు. వారి కుటుంబం వివరాలు తెలియవు. కేవలం సోషల్ మీడియాలో ప్రచారం మాత్రం జరుగుతున్నది. కొంతమంది కార్యకర్తల దగ్గర ఆ వీడియో ఉంది.. అసదుద్దీన్ ఒవైసీ దగ్గర చేతికి కూడా ఆ వీడియో పోయింది. అందుకోసం ఆయన దాన్ని చూసి మరేమనుకున్నారో ఏమో ఆయన వాళ్ల పార్టీ ఎమ్మెల్సీని సస్పెండ్ చేశారు. రాజీనామా కూడా చేయమన్నారు. ఇంతవరకు ఆ బాధిత మహిళ కూడా బయటకు రాలేదు. పోలీస్‌స్టేషన్‌లో కూడా బాధిత మహిళ ఇచ్చినట్టు ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదు. నిజంగా ఆ బాధిత మహిళ ఎవరో తెలిస్తే ఆమెను తీసుకొని పోలీస్ కమిషనర్ కానీ, డీజీపీ దగ్గరకు తీసుకెళ్లి కేసు నమోదు చేసి వెంటనే బాధిత మహిళకు న్యాయం జరిగేలా చూడాలని అసదుద్దీన్ ఒవైసీకి చెబుతున్నమన్నారు.ఆ వీడియోలు కూడా అసదుద్దీన్ ఒవైసీ దగ్గర ఉంటే వెంటనే పోలీసులకు కస్టడీలో ఇవ్వమని చెబుతున్నం. దర్యాప్తు ఎలాగైనా చేస్తరు. ఎమ్మెల్సీ కూడా నా మీద ఎవరో డీప్ ఫేక్ వీడియోలు, మార్ఫ్‌డ్ చేసి నన్ను బ్లాక్ మెయిల్ చేసేందుకు ఇంటర్‌నెట్ కాల్స్ కూడా చేస్తున్నరని ప్రయత్నిస్తున్నరు. సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో 564/20, 26 మీద కేసు నమోదైందన్నారు.



## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై నిరసనలు
## బీఆర్ఎస్ వారం రోజుల షెడ్యూల్ ఇదే

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరుబాటకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. రేవంత్ సర్కార్ వెయ్యి రోజుల పాలనలో హామీలు అమలు చేయడంలో విఫలమైందంటూ బీఆర్ఎస్ వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం నిరసన కార్యక్రమాల కార్యాచరణను ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆదేశాలు జారీ చేసింది.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సెప్టెంబర్ 1న నిరసన కార్యక్రమాలకు సంబంధించిన లోగోను ఆవిష్కరించనున్నారు. అలాగే పార్టీ పెద్దలు ప్రెస్‌మీట్ నిర్వహించనున్నారు. 2వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాలను ఎత్తిచూపుతూ నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా బాకీ కార్డులను పంపిణీ చేయనున్నారు. సెప్టెంబర్ 3న వ్యవసాయం, సాగునీటి రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు రైతు సదస్సులు ఏర్పాటు చేయనున్నారు. అలాగే 4వ తేదీన పెన్షన్‌దారులు, మహిళలకు రూ.2,500, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర హామీల అమలుపై వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.




ఇక, 5వ తేదీన జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ సమస్యపై నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. 6వ తేదీన సిద్దిపేట పట్టణంలో ఆటో ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకత్వం నిర్ణయించింది. 7న కలెక్టరేట్లలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజా సమస్యలపై దరఖాస్తులు సమర్పించనున్నారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ నిరసన కార్యక్రమాల్లో పార్టీకి చెందిన అన్ని స్థాయిల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ అధిష్ఠానం ఆదేశించింది.

## మాగనూరులో సాగునీరు వృథా
## పంటలు మునిగి రైతులకు నష్టం



**మాగనూరు:** నారాయణపేట జిల్లా సంగంబండ రిజర్వాయర్ కెనాల్ కాలువకు గండి పడి ఏళ్లుగా సాగునీరు వృథాగా ప్రవహిస్తోంది. కాలువ నుంచి బయటకు వస్తున్న నీరు పంట పొలాల్లోకి చేరడంతో చేతికొచ్చే దశలో ఉన్న పంటలు మునిగిపోతున్నాయని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు సాగునీరు వృథా అవుతుండగా.. మరోవైపు అధిక నీటితో పంటలు దెబ్బతింటున్నాయని చెబుతున్నారు.కాలువ నుంచి వచ్చిన నీరు పొలాల్లోకి చేరడంతో పాటు రహదారిపై సైతం ప్రవహిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా.. క్షేత్రస్థాయికి వచ్చి పరిస్థితిని పరిశీలించి వెళ్లిపోవడం తప్ప మరమ్మతులు చేపట్టడం లేదని మండిపడుతున్నారు.

**'పరిశీలనలతోనే సరిపెడతారా?'**

రోజురోజుకూ నీరు వృథాగా పోతుండటంతో ఒకవైపు సాగునీటి కొరత ఏర్పడే పరిస్థితి ఉందని రైతులు అంటున్నారు. మరోవైపు అధిక నీటితో పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులకు నష్టం వాటిల్లుతున్నా అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**మంత్రి ఇలాకాలోనే ఇంత నిర్లక్ష్యమా?**

ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని రైతులు అంటున్నారు. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే సాగునీరు వృథాగా పోతూ, పంటలు మునిగిపోతున్నా సంబంధిత శాఖ అధికారులు శాశ్వత చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ విధానాలు అర్థంచేసుకోవడం ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కాలువకు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని, దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## హైదరాబాద్‌లో నర్సు అనుమానస్పద మృతి కేసును ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్:** హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుక్కుగూడలో నర్సు అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన యువతి (21) హత్యకు గురైన ఘటనలో బిహార్‌కు చెందిన సైనా ఉల్లా (35)ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిందితుడిని ప్రత్యేక బృందాలు గాలించి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ ఆస్పత్రి షెల్టర్ రూమ్‌లో నర్సు అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. మృతదేహంపై గాయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**హత్య అనంతరం నిందితుడు పరారీ..**

పోలీసుల ప్రాథమిక విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు సైనా ఉల్లా ఆస్పత్రి షెల్టర్ రూమ్‌లోకి కిటికీ గ్రిల్ ద్వారా ప్రవేశించి నర్సుపై అత్యాచారయత్నానికి ప్రయత్నించినట్లు తెలిపారు. ఆమె ప్రతిఘటించడంతో నిందితుడు దాడి చేసి హత్య చేసినట్లు వెల్లడించారు. హత్య అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు చెప్పారు. తమ విచారణలో సైనా ఉల్లా నేరాన్ని అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలతో పాటు ఇతర వివరాలను సేకరించినట్లు వెల్లడించారు.



**గంటల వ్యవధిలోనే కేసును ఛేదించిన పోలీసులు**

నర్సు అనుమానాస్పద మృతి విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే పహాడీషరీఫ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడి కదలికలు, ఘటనకు సంబంధించిన ఆధారాలను పరిశీలిస్తూ దర్యాప్తు చేశారు. ప్రత్యేక బృందాల చర్యలతో నిందితుడిని గంటల వ్యవధిలోనే గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తును ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ పర్యవేక్షిస్తున్నారు.

**ఎనిమిది నెలలుగా ఆస్పత్రిలో నర్సుగా..**

మృతురాలు గత ఎనిమిది నెలలుగా తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆస్పత్రి షెల్టర్ రూమ్‌లోనే ఆమె ఉంటున్నారు. ఈరోజు (ఆదివారం) మధ్యాహ్నం నర్సు విధులకు హాజరు కాకపోవడంతో ఆస్పత్రి సిబ్బందికి అనుమానం వచ్చింది. దీంతో వారు ఆమె గదిని పరిశీలించగా అనుమానాస్పదస్థితిలో మృతిచెంది కనిపించింది. ఆ ఆస్పత్రి సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పహాడీషరీఫ్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పరిస్థితులను, ఆస్పత్రి పరిసరాలను పోలీసులు పరిశీలించారు. మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విచారణలో హత్య కోణాన్ని గుర్తించారు. అనంతరం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

**పోలీసుల దర్యాప్తు..**

నిందితుడిని అరెస్ట్ చేసినప్పటికీ కేసుకు సంబంధించిన అన్ని అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘటనకు ముందు, అనంతరం నిందితుడి కదలికలు, అతడి నేపథ్యం, ఘటనకు సంబంధించిన ఇతర ఆధారాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. తుక్కుగూడలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. నర్సు మృతిపై పోలీసులు పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడించనున్నారు.

## ప్లాస్టిక్ భూతం మధ్యన
## బోసిపోయిన రావిచెట్టు




**నల్లగొండ:** చుట్టూరా ప్లాస్టిక్ వ్యర్థాలు.. కాలుష్య పదార్థాలు.. అయితే అక్కడ మొలిచి నిలి చిన ఓ రావి చెట్టు ప్రకృతిని ప్రతినిత్యం పరిరక్షించాల్సిన మనిషి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతోంది. పర్యావరణం పట్ల మనకున్న అశ్రద్ధను గుర్తుచేస్తోంది. నల్లగొండ డంపింగ్ యార్డులో ప్లాస్టిక్ వ్యర్థాల మధ్య ఉన్న ఈ రావిచెట్టు ఆకులన్నీ రాలిపోయి బోసిపో యింది. పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష సాక్ష్యంగా మారిపోయిందీ వృక్షం.వసంతాన చిగురించి, ఆహ్లాదాన్ని పంచే చెట్టు.. ఇలా కాలుష్య కోరల్లో చిక్కుకుని బోసి పోయిన దృశ్యం చూపరులను కలవరపెడుతో ంది. టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాల నడుమ నలుగు తున్న ఆ తరువు తన ఆవేదనను వినిపిస్తోంది. ప్రకృతిని పట్టించుకోని ప్రతి ఒక్కరినీ ప్రశ్ని స్తోంది. చేజేతులా మనం నాశనం చేసు కుం టోంది ఏమిటోననిచెబుతూ పశ్చాత్తాపం కలిగిస్తోంది.

## తెలంగాణలో గోదావరి పుష్కరాలకు
## భారీ ఏర్పాట్లు మంత్రి కొండా సురేఖ




**హైదరాబాద్:** తెలంగాణలో గోదావరి పుష్కరాలను ఈసారి ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గోదావరి పుష్కరాలు అంటే ఇప్పటివరకు రాజమండ్రి మాత్రమే గుర్తొచ్చేదని, ఇకపై తెలంగాణలోనూ పుష్కరాలను గ్రాండ్‌గా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని వెల్లడించారు. ఈ ఏర్పాట్లలో భాగంగా పుష్కరాల స్పెషల్ ఆఫీసర్ కార్యాలయాన్ని ప్రజాభవన్‌లో ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు.గోదావరి నది వెంట బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న ఆలయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని కొండా సురేఖ తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆయా ప్రాంతాల్లోని దేవాలయాలను అభివృద్ధి చేసేలా పనులు చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పుష్కరాల పనులు ప్రారంభమయ్యాయని, మరికొన్ని పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు. ముఖ్యమంత్రి డైరెక్షన్‌లో అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించి నట్లు తెలిపారు. తెలంగాణలో గోదావరి పుష్క రాలను భక్తులకు గుర్తుండిపోయేలా భారీ స్థాయిలో నిర్వహించేందుకే ఉందని మంత్రి స్పష్టం చేశారు.

## 'టాక్సిక్'లో అసభ్యత తప్ప సమాజానికి
## ఉపయోగపడే సందేశం లేదు రాజాసింగ్

**హైదరాబాద్:** టాక్సిక్ సినిమాపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమాలో అశ్లీలత ఎక్కువగా ఉందని విమర్శించారు. స్నేహితులతో కలిసి మూవీకి వెళ్లిన తాను, సినిమాలోని కొన్ని సన్నివేశాలను చూసిన అనంతరం మధ్యలోనే బయటకు వచ్చానని తెలిపారు.సినిమా అంటే కేవలం వినోదం మాత్రమే కాకుండా సమాజానికి ఏదో ఒక మంచి సందేశాన్ని అందించేలా ఉండాలని రాజాసింగ్ అభిప్రాయపడ్డారు. అయితే టాక్సిక్ మూవీలో డ్రగ్స్, హత్యలు, మహిళల పట్ల అసభ్యకరమైన ప్రదర్శన తప్ప సమాజానికి ఉపయోగపడే సందేశం పెద్దగా కనిపించలేదని పేర్కొన్నారు.




**ఇరుముడి సినిమాలో మంచి సందేశం ఉంది..**

ఇదే సమయంలో ఇతర సినిమాలను ఉదాహరణగా రాజాసింగ్ ప్రస్తావించారు. ప్రముఖ నటుడు రవితేజ నటించిన ఇరుముడి సినిమాలో మంచి సందేశం ఉందని వ్యాఖ్యానించారు. అలాగే దైవ సంబంధమైన అంశాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చే సినిమాలు ప్రేక్షకుల్లో మంచి ప్రభావాన్ని చూపుతాయని పేర్కొన్నారు.

**ఛావా సినిమాను ధార్మిక విలువలను కాపాడేలా తెరకెక్కించారు..**


ఛావా సినిమా గురించి కూడా రాజాసింగ్ ప్రస్తావించారు. ఆ సినిమాలో హిందూ ధర్మానికి సంబంధించిన అనేక అంశాలను ప్రస్తావించారని తెలిపారు. ధార్మిక విలువలను కాపాడేలా కథను తెరకెక్కించారని వివరించారు.

**హీరో యష్‌కు కూడా రాజాసింగ్ సలహా..**

టాక్సిక్ మూవీలో నటించిన హీరో యష్‌కు కూడా రాజాసింగ్ సలహా ఇచ్చారు. ఇలాంటి సినిమాల్లో నటించడం వల్ల భవిష్యత్తులో చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని, కథలను ఎంపిక చేసుకునే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సినిమా రంగానికి భారీ స్థాయిలో అభిమానులు ఉన్న నేపథ్యంలో, హీరోలు తమ సినిమాల ద్వారా సమాజంపై ఎలాంటి ప్రభావం పడుతుందనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాజాసింగ్ సూచించారు. ప్రస్తుతం టాక్సిక్ మూవీపై ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ఐఏఎస్‌కు నజరానా మత్స్యశాఖలో

**హైదరాబాద్:** ప్రభుత్వంలోని ఓ శాఖలో కీలక బాధ్యతలు చూస్తున్న ఐఏఎస్ అధికారిణి రూ.2.5 కోట్లు 'నజరానా'గా పుచ్చుకొని ఓ సంస్థకు ఏకపక్షంగా కాంట్రాక్టు కట్టబెట్టిన వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఎవరా అధికారి అసలేం జరుగుతోంది అని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ఆరా తీయగా.. ఈ అవినీతి చోటు చేసుకుంటున్నది మత్స్యశాఖలో అని అధికారులు తేల్చారు. చేపల టెండర్ల ఖరారులో ఈ అవినీతి జరిగినట్లు గుర్తించి.. పూర్తిస్థాయి వివరాలు సేకరిస్తున్నారు. ఈ అంశంపై 'నీకు కాంట్రాక్టు.. నాకు 2.5 కోట్లు..!' శీర్షికన శనివారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. కాగా, ఈ కథనం కలకలం సృష్టించడంతో సీఎంవో అధికారులు సమాచారం సేకరించారు. చిన్న విభాగమైన మత్స్యశాఖలో ఇంత పెద్దమొత్తంలో అవినీతి జరగడాన్ని తీవ్రంగా పరిగణించి సమగ్ర విచారణ జరుపుతున్నారు. మరోవైపు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)రంగంలోకి దిగింది. ఏసీబీ ఉన్నతాధికారి.. ఈ అంశానికి సంబంధించి ప్రాథమిక వివరాలు సేకరించారు. శనివారం ఏసీబీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ఆరోపణలు వస్తున్న ఐఏఎసతోపాటు కాంట్రాక్టర్‌కు, ఐఏఎ?సకు మధ్య డీల్ కుదిర్చిన ఏడీ స్థాయి అధికారికి సంబంధించి అంతర్గత విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. దీంతో పైకి చిన్నదిగా కనిపించే మత్స్యశాఖలో అవినీతి.. అది కూడా ఐఏఎస్ స్థాయి అధికారి ప్రమేయం ఉండటంపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. రూ.35-40 కోట్ల టెండరు మూడేళ్లుగా ఒకే సంస్థకు ఎలా దక్కిందనే విషయాన్ని నిగ్గుతేల్చే పనిలో నిమగ్నమయ్యారు. కాగా, మత్స్యశాఖలో జరిగిన ఈ అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పలు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.



"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.